TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 252 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.08.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఫుడ్‌సేఫ్టీ కోసం ప్రత్యేక వ్యవస్థ




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టుగా, ఫుడ్ సేఫ్టీ కోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సంకల్పించారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ తెలిపారు. శాస్త్రీయ అధ్యయనం అనంతరం, త్వరలోనే ఒక కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి.. ఆహార కల్తీ కేటుగాళ్లపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ జలవిహార్ నుంచి మొదలైన ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌ను సోమవారం మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాకథాన్ జలవిహార్ నుంచి ఐమ్యాక్స్ పక్కనున్న హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొన్నేండ్లుగా మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు, బిజీ లైఫ్ స్టైల్, పెరుగుతున్న అర్బనైజేషన్ వల్ల ఇంట్లో వంట చేసుకోవడం తగ్గిపోవడంతో హోటళ్లు, రెస్టారెంట్లలో తినడం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం విపరీతంగా పెరిగిందన్నారు. ఈ డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలో ఫుడ్ ఇండస్ట్రీ కూడా వేగంగా విస్తరించిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చిన్నవి, పెద్దవి అన్నీ కలిపి సుమారు 1.41 లక్షల ఫుడ్ బిజినెస్ సంస్థలు ఉన్నాయని తెలిపారు. వీటిలో దాదాపు 80 శాతం పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉ ండటం, నగరాల్లో రెడీ టు ఈట్, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలకు ఉన్న అధిక డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. ఈ పరిస్థితిని కొంతమంది దుర్వినియోగం చేస్తూ ఆహారాల్లో కల్తీకి పాల్పడుతున్నారన్నారు. ఉప్పు, పప్పులు, చింతపండు, చక్కెర, టీ పొడి ఇలా దేన్నీ వదలడం లేదని తెలిపారు. మరోవైపు నాసిరకం నూనెలు, నాణ్యత లేని పదార్థాలతో ఆహారం తయారు చేస్తున్నారని, కల్తీ, నాసిరకం ఆహారం వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని చెప్పారు. దీర్ఘకాలంలో మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల వ్యాధులు, అధిక బరువు వంటి సమస్యలకు కూడా కల్తీ, నాసిరకం ఆహారం కారణమవుతోందని డాక్టర్లు చెబుతున్నారని తెలిపారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అంతటా నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల భారం పెరుగుతుండటానికి అనారోగ్యకర ఆహార అలవాట్లు ఒక ప్రధాన కారణంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ శాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా నిరంతర తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని, గడిచిన రెండేండ్లలో 11వేలకుపైగా తనిఖీలు నిర్వహించి, కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నాసిరకం, కల్తీ పదార్థాలతో ఆహారం తయారు చేసి అమ్ముతున్న హోటళ్లు, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామనీ, భవిష్యత్‌లోనూ ఈ తనిఖీలను మరింత కఠినతరం చేస్తామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అమలు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, కొత్తగా 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించామని, 5 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ వాహనాలను రంగంలోకి దింపామని తెలిపారు. నిజామాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో రూ.15 కోట్లతో 3 కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఆహార ఉత్పత్తిదారులు, వ్యాపారులు, వినియోగదారులందరి సమిష్టి బాధ్యత అని తెలిపారు. "ఈట్ రైట్-స్టే హెల్తీ" అనే సందేశాన్ని అందరం ఆచరిద్దాం.. కలిసికట్టుగా ఆరోగ్య తెలంగాణ నిర్మించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్..



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మాజీ మంత్రి హరీశ్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై బాధిత రైతులను కలిసేందుకు వెళ్లడాన్ని అడ్డుకున్నారు. ఈ మేరకు హరీశ్ రావు నివాసం వద్ద భారీ పోలీస్ బలగాలు మోహరించారు. అలాగే మాజీ మంత్రి సబితతో పాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా గృహ నిర్బంధం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల ఆవేదనను వినేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్ రావు విమర్శించారు.

## సూర్యాపేటకు హైస్పీడ్ రైలు

నల్లగొండ.అమృత్ తెలంగాణ:సూర్యాపేట ప్రజల చిరకాల స్వప్నం నెరవేరే సమయం ఆసన్నమైంది! కేంద్ర రైల్వే శాఖ సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లకు ఆమోదం తెలిపింది. సూర్యాపేట మీదుగా డోర్నకల్-గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది నల్లగొండకు రైల్వే కనెక్టివిటీని మెరుగు పరుస్తుంది. సుమారు రూ.5,330 కోట్ల అంచనా వ్యయంతో జరిగే ఈ ప్రాజెక్ట్, సిమెంటు, గ్రానైట్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చడం తోపాటు, సూర్యాపేటలో దశాబ్దాల రైల్వే కల నెరవేరనుంది. అత్యాధునిక హైస్పీడ్ రైలు మార్గం శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు సూర్యాపేట మీదుగా వెళ్లనుంది. డోర్నకల్-గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కూడా అను మతి లభించింది.

రెండు రైల్వే లైన్లు

సూర్యాపేట వాసులు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న కల సాకారం అయ్యే సమయం ఆసన్నమైంది. త్వరలోనే సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లు రానున్నాయి. దీనికి కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. హైస్పీడ్ రైల్ కారిడార్ కింద శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ప్రతిపాదించిన రైల్వే లైన్ ఫైనల్ లోకేషన్ సర్వే(ఎఫ్ఎల్ఎస్)లో భాగంగా సూర్యాపేట, నల్లగొండ మీదుగా డోర్నకల్-గద్వాల లైన్‌కు కేంద్ర రైల్వే శాఖ గ్రీన్‌సిగల్ ఇచ్చింది. సూర్యాపేట జిల్లా కేంద్ర రైల్వే కనెక్టివిటీ కోసం పరిసర ప్రాంత ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ గతంలో చాలా సార్లు.. కొత్త రైల్వే లైన్లను పత్రిపాదించినా పట్టాలెక్కలేదు. ఇటీవల రైల్వే శాఖ.. విశాఖపట్నం నుంచి విజయవాడ, సూర్యాపేట మీదుగా శంషాబాద్ వరకు, అలానే విశాఖపట్నం నుంచి విజయవాడ మీదుగా కర్నూల్ వరకు హైస్పీడ్ రైల్వే కారిడార్ కోసం ప్రిలిమినరీ ఇంజినీరింగ్ ట్రాఫిక్ (పెట్) సర్వే చేపట్టింది. ఈ సర్వే గతేడాది చివరలో పూర్తయింది. దీంతో దానిని ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లో పొందుపరిచింది. ఇలా పొందుపరిచిన కొత్తలైన్ ఎఫ్ఎల్ఎస్‌కు కేంద్రం రూ.4.71 కోట్లు కేటాయించింది. ఇది కార్యరూపం దాల్చితే



గంటకు 220 కిలోమీటర్ల వేగంతో నడిచే హైస్పీడ్ రైలు సేవలు సూర్యాపేట వాసులకు అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు డోర్నకల్-గద్వాల వరకు 296 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్‌లో భాగంగా సూర్యాపేట, నల్లగొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి మీదుగా గద్వాల వరకు ఎఫ్ఎల్ఎస్‌కు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ పనుల కోసం రూ.7.40 కోట్లు కేటాయించింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ ఏర్పడనుంది.

పెరగనున్న సేవలు

సికింద్రాబాద్ -- విజయవాడ రైల్వే లైన్ ప్రాంతంలో ఈ కొత్తమార్గం సుగమం కావడంతో ప్రయాణికులకు మెరుగైన సేవలు, త్వరితగతిన ప్రయాణం చేసే అవకాశాలు దక్కనున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, సికింద్రాబాద్, విజయవాడ రైలు మార్గాలను అనుసంధానం చేసేలా పనులు సాగుతున్నాయి.కొత్త రైల్వేలైన పూర్తయితే ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులకు బెంగుళూరు వెళ్లడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.

## మా పార్టీలో బంజారాలకు సముచిత గౌరవం



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: తాము స్థాపించబోయే కొత్త పార్టీలో బంజారా సమాజానికి సముచిత గౌరవం, రాజకీయ అవకాశాలు కల్పిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. సోమవారం హైదరాబాద్‌లో రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ తో పాటు పలువురు బంజారా ప్రముఖులతో నాయక్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారితో ఆమె చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కూడా ఎప్పుడు మంత్రివర్గంలో బంజారాలకు ఎప్పుడూ ప్రాతినిథ్యం ఉందనీ, అయితే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించలేదని మండిపడ్డారు. కొత్త పార్టీ విధివిధానాల రూపకల్పనలో బంజారా మేధావులు, ప్రముఖులు తమ అమూల్యమైన సలహాలు అందించాలని కోరారు.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే బంజారా యువతకు, నాయకులకు తమ పార్టీ సాదర స్వాగతం పలుకుతుందన్నారు. సమావేశంలో బంజారా ప్రముఖులు, ట్రైబల్ వెల్ఫేర్ మాజీ కమిషనర్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి లక్ష్మణ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ భీమ్లా నాయక్, బస్కీ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి హరి నాయక్, ఎలక్ట్రిసిటీ బోర్డు ట్రైబల్ వింగ్ అధ్యక్షులు నారాయణ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మీడియా సెక్రెటరీ భీముడు నాయక్, ఎలక్ట్రిసిటీ డీఈఈ బాలాజీ నాయక్, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్ నాయక్, జాగృతి నాయకులు మోహన్ నాయక్, కళ్యాణ్ నాయక్, సక్రు నాయక్, రవి రాథోడ్, శివ నాయక్, రాంజీ నాయక్, మహేందర్ నాయక్, మానుకోట కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖను ఖాళీ చేయించాలి

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఆర్టీసీ బస్‌భవన్‌లోని మొదటి అంతస్థునుంచి వాణిజ్య పన్నుల శాఖను వెంటనే ఖాళీ చేయించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. తద్వారా ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం మంత్రికి వినతిపత్రాన్ని ఈమెయిల్ పంపించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి విఎస్‌రావు ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ మధ్య ఆస్తులతోపాటు ఇతర వివాదాలను పరిష్కరించాలని సూచించారు. ఆర్టీసీ చట్టం 1950 ప్రకారం ఆర్టీసీ ఆస్తులపై ప్రభుత్వానికి ఏకపక్ష హక్కు లేదని స్పష్టం చేశారు. రవాణా శాఖ మంత్రి ఈ సమస్యలపై చొరవ చేసి పరిష్కరించాలని చెప్పారు. బస్‌భవన్‌లో ఏ బ్లాక్‌ను తాళాలు పగులగొట్టి ఆక్రమిం చుకోవడాన్ని ఖండించారు. ఇది అభ్యంతరకరమైన విషయ మని వ్యాఖ్యానించారు. విద్యుత్ బస్సుల రాకతో రాష్ట్రవ్యా ప్తంగా అనేక డిపోల్లో ఆర్టీసీ బస్సులను ఖాళీ చేయిం చడాన్ని తప్పుబట్టారు. ఇది ఎంతమాత్రం సరికాదని చెప్పారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలి - కలెక్టర్ రాజర్షి షా

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య స్పృహ కలిగి ఉండాలి: ఎంపీ గోడం నగేష్




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎంపీ జి నగేష్



హాజరైన వైద్యులు ఆశ వర్కర్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక రిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాదు నియోజకవర్గ శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలని, నిన్నటి నుండి ప్రారంభమైన ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా సేఫ్ మదర్ హుడ్, ఎయిడ్స్ నివారణ, ఆయుష్ వంటి అంశాలపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రి జిల్లాకే కాకుండా పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని కొనియాడారు. ముఖ్యంగా సర్జికల్ ఆంకాలజీ విభాగంలో జరుగుతున్న శస్త్రచికిత్సలు, శిశు మరణాల రేటును తగ్గించేందుకు చేపట్టిన 'సంకల్ప' ప్రోగ్రామ్ ద్వారా రిమ్స్ కు జాతీయ స్థాయి గుర్తింపు, టీబీ నివారణలో జిల్లా యంత్రాంగం సాధించిన పురోగతికి గాను అవార్డులు రావడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయి నుండే పిల్లలు గుట్కా, పాన్ మసాలా, మద్యం, గంజాయి వంటి అలవాట్లకు లోనవుతుండటం ఆందోళనకరమని, ఇటువంటి వారిని గుర్తించి రిమ్స్ లేదా స్వచ్ఛంద సంస్థలు నడిపే డి–అడిక్షన్ సెంటర్లలో చేర్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలలో రక్తహీనత (అనిమియా) సమస్య తీవ్రంగా ఉందని, అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను సక్రమంగా వాడేలా చూడాలన్నారు. ఆర్.ఎం.పిల వద్దకు వెళ్లి అనవసరమైన యాంటీబయాటిక్స్, ఇంజక్షన్లు తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, తగినంత నీరు తాగడం, 6 నుండి 7 గంటల నిద్ర, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ యోగా, వ్యాయామం వంటివి అలవర్చుకోవాలని సూచించారు.

ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, మానవ జీవితం చాలా స్వల్పమైనదని, డబ్ల్యూహెచ్ఓ నివేదికల ప్రకారం సగటు జీవితకాలం 60 నుండి 70 ఏళ్లకు తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇది కేవలం సంబరాల కోసం కాకుండా మన ఆరోగ్యంపై మనకు అవగాహన కలిగించే 'అలారం' వంటిదని పేర్కొన్నారు. నేటి సమాజంలో 30–40 ఏళ్లకే అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరిగితే ప్రభుత్వం వైద్యం కోసం చేసే భారీ ఖర్చు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వైద్యులను ఎంతగానో నమ్ముతారని, వారికి సరైన అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలోని ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సకు పరిమితం కాకుండా హై డోస్ మందులు, పెయిన్ కిల్లర్లు ఇవ్వడం వల్ల ప్రాణాపాయం సంభవిస్తోందని హెచ్చరించారు. గతంలో బజార్ హత్నూర్, గాదిగూడ వంటి మండలాల్లో కిడ్నీ సమస్యలతో పలువురు మృతి చెందడానికి విదేశాల నుండి వచ్చిన అనర్హులైన వ్యక్తులు చేసే వైద్యమే కారణమని గుర్తు చేశారు. యువత గంజాయి, గుట్కా, సిగరెట్లు వంటి వ్యసనాలకు బానిసలవుతున్నారని, దీనిపై కఠిన నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. శారీరక, మానసిక దృఢత్వం కోసం ప్రతి ఒక్కరూ నడక, యోగా ధ్యానం వంటి అలవాట్లను జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మనిషి ఏ రంగంలో ఉన్నా విపరీతమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒత్తిడి నుండి బయటపడాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా మనం తీసుకునే ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, నడక వంటి అంశాలను సమన్వయం చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగా అని, 2014–15లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగా ప్రాముఖ్యతను ప్రపంచ వేదికలపై చాటిచెప్పినప్పుడు మొదట్లో కొందరు విమర్శించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే, ఐక్యరాజ్యసమితిలో యోగాను గుర్తించిన తర్వాత, శాస్త్రీయంగా దీనివల్ల మందుల వాడకం దాదాపు 44 శాతం తగ్గిందని అనేక పరిశోధనలు నిరూపిస్తున్నాయని వివరించారు. యోగాను అలవరచుకోవడం ద్వారా సుమారు 50 నుండి 60 శాతం వరకు రోగాల బారిన పడకుండా ఉండవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, తప్పనిసరిగా సమయానికి ఆహారం, నిద్ర తీసుకోవాలని సూచించారు. బయట ఫుడ్ తీసుకోకుండా ఆరోగ్య పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా టిబి నియంత్రణపై ప్రతిజ్ఞ చేసి, ఆయుష్ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. తదుపరి ఉత్తమ వైద్య సేవలు అందించిన పలువురు వైద్యులకు, సిబ్బందికి, నిక్షయ మిత్రాలకు కలెక్టర్, ఎంపీ ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం నూతన టిబి ఎక్స్ రే యంత్రాన్ని కలెక్టర్, ఎంపీ ఆవిష్కరించి, టిబి వ్యాధిగ్రస్థులకు నిక్షయా పోషన్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, లీగల్ అడ్వైజర్ దాసరి గంగారం, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పట్టణంలోని వినాయక్ చౌక్ బాలక్ మందిర్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించిన ఆయన, కేంద్రంలోని వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిబంధనల ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు ఉదయ్ రావు, ప్రేమ్ నివాస్, చీఫ్ సూపరింటెండెంట్ సారా ఖాతూన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాజ్వేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మాజీ శాసనసభ్యులు అజ్మీరా గోవింద నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మాజీ మంత్రి సముద్రల. వేణుగోపాల చారి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి. రాజేశ్వర్

అమృత్ తెలంగాణ లిఖానాపూర్: న్యూస్‌లి మాజీ శాసనసభ్యులు అజ్మీరా గోవిందు నాయక్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినారు. వారి కుటుంబ సభ్యులను మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ ఎస్,వేణుగోపాల చారి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ మంగళవారం పరామర్శినారు. గోవింద్ నాయక్ సతీమణి మరియు సోదరుడు హరినాయక్ కి పరామర్శించారు ఈ పరామర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బనవత్ గోవింద నాయక్ బీసీ సెల్ నాయకులు డాక్టర్ ఇస వేని మనోజ్ యాదవ్, స్వర్ణ ప్రాజెక్టు మాజీ అధ్యక్షులు ఒల్రత్రి.నారాయణరెడ్డి దేవరకొట మాజీ డైరెక్టర్ సంతోష్ కుమార్, సతీష్ వర్మ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గాంజా గస్తీ కార్యక్రమం

## గాంజా, మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లాలో గాంజా వినియోగం మరియు మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో "గాంజా గస్తీ" కార్యక్రమాన్ని విస్తృతంగా,సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లోని ప్రజలకు, విద్యార్థులకు గాంజా వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాంజా, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు, యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని వివరించారు. ముఖ్యంగా యువత గాంజా వంటి మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గాంజా, మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు, అలాగే ఎవరైనా గాంజా విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల లి తెలిపారు.

# శ్రీ విఠల్ రుక్మిణి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## దేవుళ్ళ కార్యక్రమానికి కచ్చితంగా హాజరవుతా విటలేశ్వరుని రూపమే వెంకటేశ్వర స్వామి




.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు పూల గుచ్చం అందజేస్తున్న గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పక్కన గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి

అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో మహార్ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విఠల్ రుక్మిణి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కార్యక్రమం ఏదైనా ప్రజలందరూ కలిసికట్టుగా చేసుకోవాలన్నారు. విఠల్ రుక్మిణి ల ఆశీర్వాదం గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. విటలేశ్వరుని రూపంలో సాక్షాత్తు వేంకటేశ్వర స్వామి పండరిపూర్ లో దర్శనమిస్తారని చెప్పిన జగన్నాథుడి మాటను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




హాజరైన మండల నాయకులు మరియు గ్రామ ప్రజలు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి: అమృత్ తెలంగాణ: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మధ్య దళారుల ద్వారా నష్టపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం రైతులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రంలో ధాన్యం తూకం, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే, వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి, ఎంపిడిఓ శేషు కుమార్, తహసిల్దార్ దయానందం, ఏపీఎం యాదమ్మ, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు, సీఈఓ యాదగిరి, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి రెమ్యూనరేషన్ చెల్లించాలని రెండో రోజు కొనసాగిన ఉపాధ్యాయుల జేఏసీ నిరసన




నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న కు వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గతేడాది పదోతరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికం డబ్బులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఐక్య ఉపాధ్యాయ సంఘాల నేతలు నిరసన చేపట్టారు. నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ శివారులోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల మూల్యాంకన కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో టీటీజేఏసీ, యూఎస్పీసీ, జాక్టో ఉపాధ్యాయ జేఏసీలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పదోతరగతి మూల్యాంకనం, కులగణన విధులకు సంబంధించిన పారితోషికాలను తక్షణమే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ స్పాట్ రేట్లను రెండుసార్లు పెంచిన ప్రభుత్వం, ఏడేండ్లుగా పదో తరగతి మూల్యాంకన రేట్లను పెంచలేదని పేర్కొన్నారు. ఎస్ఎస్సీ స్పాట్ రేట్లను కనీసం 50 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేంద్రబాబు, రమణారావు, ఎస్టియుటిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్, లక్ష్మణ్, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు దాసరి శంకర్, టియుటిఎఫ్ అధ్యక్షులు తోడిశెట్టి రవికాంత్,టిపిటిఎఫ్ అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్, డిటిఎఫ్ అధ్యక్షులు మహేంద్ర చారి, తపస్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, టిపిఆర్టియు నాయకులు రవిరాజ్, గంగాధర్, హరిహర నాథ్, టిఆర్టిఎఫ్ నాయకులు ప్రశాంత్, వ్యాయామ సంఘ నాయకులు రవీందర్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిప్పిరి సభ గ్రాండ్ సక్సెస్ -- జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

బజార్హత్నూర్ మండలం పిప్పిరి వద్ద నిన్న నిర్వహించిన బహిరంగ సభ అపూర్వ విజయం సాధించడం పట్ల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డీసీసీ) అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ హర్షం వ్యక్తం చేశారు . మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క వారితో పాటు సభలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ పిప్పిరి సభను విజయవంతం చేసినందుకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారికి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి,బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ కి, ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి కి,ఆదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు భారీగా తరలివచ్చిన ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిప్పిరి సభ వేదికగా ముఖ్యమంత్రి ఆదిలాబాద్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారని నరేష్ జాదవ్ పేర్కొన్నారు. జిల్లాకు యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారని ఇది విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని అన్నారు.బోథ్ నియోజకవర్గ వరప్రదాయని కుప్టి ప్రాజెక్ట్ పనులు, అలాగే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట జిల్లా రైతాంగానికి కొండంత అండ అని తెలిపారు.జూన్ 2 లోపు ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభించేలా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆదిలాబాద్ – ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, స్థానిక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సహజ వనరులు పుష్కలంగా ఉన్న ఆదిలాబాద్ను జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని , పర్యాటక



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్

రంగంలో జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వివరించారు. పిప్పిరి సభ ను కవర్ చేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు డాక్టర్ నరేష్ జాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత మాజీ డిసిసి సాజిద్ ఖాన్ మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి , కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ,ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ , గిమ్మ దీపక్ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ గజిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి , మల్యాల కరుణాకర్ గౌలి సంజీవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ లో డ్రైవింగ్ లైసెన్స్ కు కొత్త నిబంధనలు!

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:ఏప్రిల్ 05:రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ, ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్ను రూపొందించారు. బాధ్య తాయుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రింకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తిచేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబం ధనలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధ తులు, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్ధతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్ధమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు, అద్దాల



వినియోగాన్ని కూడా తెలి యజేస్తారు. అంతేకాదు, ఓవర్టేకింగ్ చేసే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు.... రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబ ర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్ఎల్ఆర్ కోసం అప్లై చేసుకుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముం దుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి. అయితే, ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నా రు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా, ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోంది.

# తులసి మాత గోమాత పూజలు ప్రతి హిందువు చేయాలి ....

## కుంకుమార్చన పూజ వల్ల కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణ.......

## హిందూ సమ్మేళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు.......



హిందూ సమ్మేళనములో భాగంగా ముఖ్య అతిథులుగా "" శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామి దిభువనేశ్వరి పీఠాధిపతులు """



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళ భక్తులు



భక్తులకు ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన


హిందూ సమ్మేళనము కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు

నిర్మల్ జిల్లా కుబీర్ ఏప్రిల్ 7 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలోని శ్రీ విట్ఠలేశ్వర ఆలయంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు హిందూ సమ్మేళన కార్యక్రమములో ప్రధాన వక్తగా పాల్గొన్న జిన్నా సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ గ్రామ వికాస్ ప్రముఖ్, మాట్లాడుతూ తులసిమాత,గోమాత పూజలు ప్రతి ఒక్కరు చేయాలని,కుంకుమార్చన పూజ వల్ల కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారని, హనుమాన్ చాలీసా పారాయణం తప్పనిసరి చేయాలని,పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమార్చనలో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని,హిందువులు సంఘటితం కావాలని,చైతన్యం రావాల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకోవడం,మన హిందూ ఐక్యతకు ఏక తాటిపై నడపడానికి ఏర్పాటు చేసిన సంస్థనే ఆర్ఎస్ఎస్ అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా గోమాత పూజ చేయగా, పలు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు కనువిందు కలిగించాయి. జెడ్పిఎస్ఎస్ కుబీర్ ఎన్ సీసీ విద్యార్థులు చేసిన సేవ అమోఘనియం. హిందు ధర్మం గొప్పదని,మన సంస్కృతి సాంప్రదాయాల గౌరవించాల్సిన అవసరం ఉందని వక్తలు అన్నారు

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

## మెట్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 07: మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ హమాలీ జాడు దడువాయి రైతులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ ఎండ కాలం దృశ్య ఎండలో పనిచేస్తూ ఉన్న అమాలి జాడు కార్మికులు అలాగే అమ్మకానికి వచ్చిన రైతులకు ఇబ్బంది కలగకుండా ఉ ఒడేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ డైరెక్టర్ పుల్లూరు నవీన్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఆపరేటర్ సతీష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జగ్గాసాగర్ పీహెచ్సీ ఆరోగ్య సిబ్బందికి సత్కారం చేసిన సర్పంచ్ పుల్ల సాయి గౌడ్

మెట్ పల్లి రూరల్ ఏప్రిల్ 07: ఉత్తమ సేవలందించిన వైద్యులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ చేతుల మీదుగా పురస్కారాలు,ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఆకే)లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ సత్కరించారు. గ్రామ ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు పీహెచ్సీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ వైద్యురాలు గా డా. తాటిపర్తి శివాని గారిని సత్కరించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తున్నందుకు ఆమెను ప్రశంసించారు.అదేవిధంగా ఉత్తమ ఏఎన్ఎం గా ఎన్. ప్రియదర్శిని గారికి పురస్కారం అందజేశారు. అలాగే గ్రామాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేస్తూ కృషి చేస్తున్న ఆశా కార్యకర్తలకు కూడా అవార్డులు ప్రదానం చేశారు.



రంగారావుపేటకు చెందిన సిలువేరి మమత మరియు కొండ్రికార్ల గ్రామానికి చెందిన చిలువేరి రేఖ గార్లు ఉత్తమ ఆశా కార్యకర్తలుగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్సీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,11వ వార్డు సభ్యులు రాజేశం ,పీహెచ్సీ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందజేయడం పట్ల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# ఉచిత వైద్య శిబిరం -- 150 మందికి రక్త పరీక్షలు



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 07: భూషణరావుపేట గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గ్రామీణ వైద్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న సాయంత్రం ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మందికి రక్త నమూనాల సేకరణ చేసి పరీక్షలు నిర్వహించి, వారికి బ్లడ్ గ్రూప్ ఐడి కార్డులను అందజేశారు.శిబిరానికి వచ్చిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గతంలో కూడా గ్రామంలో పలు ఉచిత వైద్య, రక్తదాన మరియు రక్త నమూనాల సేకరణ శిబిరాలు నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.జగిత్యాల జిల్లా స్థాయిలో రక్తదాతల సమన్వయంలో భాగంగా అవసరమైన వారికి రక్తదాతలను అందుబాటులోకి తీసుకురావడంలో కూడా శ్రీనివాస్ గౌడ్ సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా



శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైనప్పుడు ముందుగానే వ్యక్తుల బ్లడ్ గ్రూప్ వివరాలు తెలిసి ఉంటే రక్తదానం చేయడం లేదా స్వీకరించడం సులభమవుతుందని, దీని ద్వారా తక్షణమే రక్తం అందించి ప్రాణాలను కాపాడగలమన్నారు. అదేవిధంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు నుండి తమ క్లినిక్లో ప్రతిరోజు ఒక గంటపాటు ఉచిత ప్రథమ చికిత్స వైద్య సేవలు అందించడం ప్రారంభిస్తున్నామని తెలిపారు.

# గొల్ల కుర్మలకు నగదు బదిలీ వెంటనే ప్రారంభించాలి...

భువనగిరి :అమృత్ తెలంగాణ: గత అసెంబ్లీ ఎన్నికల మెనిపెస్టోలో గొల్ల కుర్మలకు100 రోజుల్లో ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ హామీని వెంటనే ప్రారంభించాలని గొర్రెల,మేకల పెంపందార్ల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జి ఎం పి ఎస్ యాదాద్రి జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం భువనగిరి వృత్తిదారుల కార్యాలయంలో మద్దెపురం రాజు అధ్యక్షతన నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ




అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా అమలు చేయలేదని విమర్శించారు.వరుసగా ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో ?700 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందనే సాకుతో రెండున్నర సంవత్సరాల కాలంగా గొర్రెలు పంపిణీ నిలిపివేసిందని అన్నారు.అవినీతిపై విచారణ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత లతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒకరికి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, పట్టణ దవాఖానాలు, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నియామకం చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బెల్లంపల్లి, లక్షెట్టిపేట ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, జిల్లాలోని భీమారం, కన్నెపల్లి మండల కేంద్రాలలో ప్రజల సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్

పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్స్ రే, ఫోటోథెరపి సేవలు అందిస్తున్నామని, నర్సింగ్ కళాశాల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రం అండతో



సమగ్ర ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం తయారు చేసుకోవాలని, 72 రకాల రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించడం జరుగుతోందని తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను గుర్తించడము, మొబైల్ ఎక్స్రే ద్వారా మారుమూల గ్రామాలలో పరీక్షలు చేయడం, జాతీయ కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భవతుల నమోదు, ఆసుపత్రులలో ప్రసవాలు, సిజేరియన్లు లేకుండా సాధారణ ప్రసవాలపైన ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. 100 శాతం టీకాలు ఇప్పించడం, అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం, డయాబెటిస్, బిపి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 14 సంవత్సరాల వయసు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందని, హోమియోపతి, ఆయుర్వేదం లాంటి ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వైద్యాధికారులు డా. అమర్, డా. రమ్య, వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఈ నెల 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 7, 2026: భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈ నెల 14వ తేదీన పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, 9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరుగుతుందని, 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తుల నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు,



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# ఇటీవలి మరణించిన డిసిఓ నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారుల ఆర్థిక సహాయం.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో డిసిఓ గా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉ ంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్,



ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారుల ఉన్నారు.

# పంతంగి గ్రామానికి బస్సు పునరుద్ధరణ కోరుతూ వినతి..

చౌటుప్పల్ రూరల్ : అమృత్ తెలంగాణ: మా గ్రామానికి గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌కు మంగళవారం ఉప సర్పంచ్ బోయ సదానందం ఆధ్వరంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సదానందం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దిల్‌సుఖ్‌నగర్ నుండి పంతంగి గ్రామానికి నడుస్తున్న 555పీ నంబర్ గల బస్సు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ బస్సు ద్వారా గ్రామ ప్రజలు ఉపాధి, ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు సమీప ప్రాంతాలకు సులభంగా రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. అలాగే గ్రామంలోని విద్యార్థులు విద్యాభ్యాసం కోసం, రైతులు మరియు వ్యాపారస్తులు తమ పనుల కోసం ఈ బస్సుపై ఆధారపడుతున్నారని చెప్పారు. అయితే ఇటీవల ఈ బస్సు సర్వీసు నిలిపివేయడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కావున ప్రజల సౌకర్యార్థం 555పీ బస్సు సర్వీసును వెంటనే పునఃప్రారంభించాలని =జ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి, గుండెపురం ప్రతిభ నరేష్, గాడ్డుల శ్వేత ప్రవీణ్, బండ శేఖర్, బొమ్మని రాజశేఖర్, బాతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్థం కాని సందిగ్ధంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!

నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో





సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

# చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉ ండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.




# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉ దయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com